మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

గురువారం 25 జూలై 2024 పేజీలు 8

- బాలానగర్‌లో అధిక ధరలకు మద్యం విక్రయాలు...?
- హోల్ సేల్, రిటైల్ పేరిట బెల్టు షాపులకు ప్రోత్సాహం..!
- అధికారుల కనుసన్నల్లోనే బహిరంగ వ్యాపారం..?
- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి బెల్టు షాపుల పై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చిన... బేఖాతార్ చేస్తున్న అధికారులు..?
- బెల్టు షాపులను ప్రోత్సహిస్తున్న వైన్స్ యజమానులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నా మండల ప్రజలు

# పల్లెల్లో జోరుగా..

పచ్చని పల్లెలలో చిచ్చురేగుతుంది ఇష్టానుసారంగా పల్లెలలో బెల్టు షాపుల దందా మొదలైంది. దీంతో పల్లెలలో కూలీల జీవితం చిద్రమౌతుంది పల్లె బతుకులు అగమ్య గోచరంగా తయారు అయింది ఇంత తంతు జరుగుతున్న పట్టించుకోని ఎక్సైజ్ అధికారుల తీరు పలు విమర్శలకు దారితీస్తుంది అధికారుల కనుసన్నలోనే ఈ మద్యం వ్యాపారం బహిరంగంగా సాగుతుందని అపవాదు లేకపోలేదు డబ్బు సంపాదనలో మద్యం మాఫియా రూటే సపరేటు.. మద్యం అమ్మకాల అనుమతుల కోసం వందల సంఖ్యలో టెండర్‌లు వేసి కోట్ల రూపాయలు ఖర్చు చేసిన మద్యం వ్యాపారులు నయా దందాకు తెరలేపుతున్నారు. టెండర్లలో తమకు దక్కిన మద్యం దుకాణాల్లోనే టెండర్ల ద్వారా పొయిన నష్టాన్ని భర్తీ చేసుకుని మరింత లాభాలు పొందేందుకు మంచి పన్నాగమే పన్నారు.!?. ఎక్కడికక్కడ మద్యం వ్యాపారులంతా అమాయక ప్రజలను నిలువునా దోచుకుంటున్నారు. వీరి దన దాహం తీర్చుకునేందుకు పచ్చని పల్లెలను టార్గెట్‌గా చేసుకుని గ్రామాల్లో బెల్టు దుకాణాలను ప్రోత్సహిస్తున్నారు. నేడు చిన్న పల్లెటూరిలో సైతం హై బ్రాండ్ లిక్కర్ అందుబాటులో ఉంది..? అంటే మన ఆబ్కారీ అధికారుల తీరు ఏవిదంగా ఉందో మనకు ఇట్టే అర్థమవుతుంది. బాలానగర్ మండలంలో మద్యం సిండికేట్ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయల్లా కొనసాగుతుంది. ఇక మండల పరిధిలోని పల్లెల్లో బెల్టు షాపుల రూపంలో మద్యం ఏరులై పారుతుంది. మద్యం మాఫియా అండదండలుతో దవడంతో గ్రామాల్లో కుటీర పరిశ్రమల్లా బెల్టుషాపులు వెలుస్తున్నాయి.

**– బాలానగర్, మేజర్‌న్యూస్**

# మద్యం దందా..!



***నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులు..***

నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నా అడిగే నాధుడే కరువయ్యారు.! ఆబ్కారీ అధికారుల చేతులు తడుపుతూ మద్యం సిండికేట్ చేస్తున్న దందా అంతా ఇంతా కాదు. వైన్ షాపులో వ్యాపారులు ఈ బెల్ట్ దుకాణాలకు అమ్మే మద్యం ధర ఎమ్మార్పీ కంటే ఎక్కువగా ఉంటుంది. ఇక్కడి నుండి అధిక ధరకు మద్యం కొనుగోలు చేసి తమ గ్రామాల్లో ని బెల్ట్ దుకాణాల్లో మరింత ఎక్కువ ధరకు అమ్ముకోవడం పరిపాటిగా మారింది. మద్యం వ్యాపారులు బెల్టు షాపుల నిర్వాహకుల నుండి ఒక క్వాటర్ పై 10, ఆఫ్ పై 20, బీర్ పై 20 రూపాయలను అదనంగా వసూలు చేస్తున్నారు ..!! ఇక బెల్టు షాపుల వారు ఒక్కో బాటిల్ కు 30, 40 రూపాయలు అంతకు పైగా ఇష్టం వచ్చిన ధరకు అమ్మకాలు చేస్తూ ప్రజల జేబులకు చిల్లులు పెడుతున్నారు. మండలపరిధిలో ప్రతి గ్రామంలో కనీసం 10 దుకాణాలకు తక్కువగా బెల్టు షాపులు ఉండవంటే అతిశయోక్తి కాదనే చెప్పవచ్చు.

***బానిస అవుతున్న యువత..***

గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్టుషాపులు నిర్వహణతో ప్రధానంగా యువత పెడదారిలో ప్రయాణిస్తుంది. ఎంతో విలువైన తమ భవిష్యత్తును అబాసుపాలు చేసుకుంటుంది. గ్రామాల్లో రాత్రి సమయంలో మద్యం అమ్మకాలు చేయడం వల్ల యువత మద్యం మత్తులో ఏం చేస్తున్నారో అర్థం కాకుండా పోతుంది మద్యం మత్తులో వాహనాలు నడిపి కొన్ని సందర్భాల్లో తమ విలువైన ప్రాణాలను

2లో

## జంతు జనన నియంత్రణ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్



**పాలమూరు మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ పట్టణంలోని జంతు జనన నియంత్రణ కేంద్రంను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి బుధవారం సందర్శించారు. పురపాలక సంఘం ఆద్వర్యం లు నిర్వహిస్తున్న జనన నియంత్రణ కేంద్రంలో వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ అంశాలపై మున్సిపల్ కమిషనర్, పశు సంవర్ధక శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజూ 10 వీధికుక్కలకు కుటుంబనియంత్రణ నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రోజు 50 వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స నిర్వహించాలని,జంతు జనన నియంత్రణ కేంద్రంలో జడ్చర్ల, భూత్పూరు మున్సిపాలిటీలోను జనన నియంత్రణ నిర్వహించాలన్నారు. జంతు జనన నియంత్రణ కేంద్రం మరింత విస్తరించాలని సూచించారు. రామయ్య బౌలిలో వరద నీరు ద్వారా గతంలో ముంపుకు గురయ్యే ప్రాంతాన్ని సందర్శించారు. మర్లు దగ్గర వరద నీరు కాల్వ నుండి శివశక్తినగర్ పక్కన కాల్వ కు వరద నీరు డైవర్ట్ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. డ్రయిన్ అంచున ఉన్న సక్సెస్ స్కూల్ ప్రమాదం కు గురయ్యే అవకాశం ఉన్నందున స్కూల్ యాజమాన్యం ను అప్రమత్తం చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, పశు సంవర్ధక శాఖ జె.డి.మధుసూదన్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి,పశు సంవర్ధక శాఖ ఏ.డి వెంకటేశ్వర్లు ఉన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి నియోజక వర్గంలోని వెల్దండ మండలం కొట్ర చౌరస్తాలో ఏర్పాటు చేసిన మాజీ కేంద్రమంత్రి సూదిని జైపాల్ రెడ్డి విగ్రహాన్ని ఈనెల 28న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారు. ఈకార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్‌లు బుధవారం ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు, కల్వకుర్తి పట్టణంలోని స్టేడియం గ్రౌండ్‌లో హెలిప్యాడ్ స్థల%శీ%, మున్సిపల్ కార్యాలయ పక్కన ఉన్న బిఎస్ఎన్ఎల్ స్థలంలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి బహిరంగ సభ స్థలిని పరిశీలించారు, అనంతరం కల్వకుర్తి తాహసిల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం

మిగతా 2లో

## మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని, మహిళ అభివృద్ధి తోనే దేశ పురోగతి సాధిస్తుందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో నిర్వహించిన మండల మహిళా సమాఖ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ కు మహిళా సమాఖ్య సభ్యులు మంగళ హారతితో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సమావేశంలో ముందుగా మండల మహిళా సమాఖ్యకు సంబంధించిన అన్ని గ్రామాల సంఘాల సభ్యుల పరిచయ కార్యక్రమం జరిగింది. మండలంలో 46 గ్రామైక్య సంఘాలు ఉన్నాయని సమాఖ్య సభ్యులు కలెక్టర్‌కు తెలిపారు. సమావేశంలోని ఎజెండా అంశాలైన సమాఖ్య పనితీ రు, బ్యాంకు లింకేజీ, శ్రీనిధి తదితర వాటి గురించి సమాఖ్య కార్యదర్శి నివేదిక చదివి వినిపించారు. కలెక్టర్ మాట్లాడుతూ మహిళల అభివృద్ధి తోనే దేశం పురోగతి వైపు ప్రయాణిస్తుందని, మహిళలకు స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థిక సహాయం పొందెలెగా నూతన టెక్నాలజీతో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఆర్జించేవిధంగా వారికి శిక్షణ ఇప్పించాలని అధికారులకు సూచించారు. మహిళ ఎంటర్ ప్రైజెస్ సంబందించి మండలంలో మహిళాలు ఏ విధంగా వ్యాపారాలు నిర్వహిస్తునారని లబ్ధిదారుల నుంచి వివరాలను తెలుసుకొని వారిని సభ ముఖంగా అభినందించి మిగత వారికి మార్గదర్శకం కావలెనని సూచించారు.

మిగతా 2లో

## మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలకు హెూం మంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలి

**- బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డా.మేకల శిల్పారెడ్డి**



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని మహిళలపై జరుగుతున్న అకృత్యాలకు హెూం శాఖను నిర్వహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలని బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డా.మేకల శిల్పారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మహిళా మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా కేంద్రంలోని ఎన్విఆర్ బంక్వెట్ హాల్ లో జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డా.మేకల శిల్పా రెడ్డిని జిల్లా ఉపాధ్యక్షులు ఏ. సీతారాములు వారి కుటుంబ సభ్యులు ఏ.కావ్య ,ఏ. భవ్య గజమాలతో సత్కరించారు. డా. మేకల శిల్పారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకునే వ్యవహారాల్లో

మిగతా 2లో

## పల్లెలలో జోరుగా.. మద్యం దందా..!!

(మొదటిపేజీ తరువాయి)

కూడా యువత పోగొట్టుకున్న సంఘటనలు ఉన్నాయి. కొన్ని సందర్భాల్లో భార్య భర్తలు గొడవలు పడి మద్యం మత్తులో క్షణికావేశం లో ఏం జరిగింది అనీ తెలుసుకునే లోపు ఘోరం జరిగిపోతుంది దీంతో మద్యం చిచ్చుతో పల్లె బతుకులు చిత్రమౌతుంది.

**ఇదండీ.. ఎక్సైజ్ శాఖ పనితీరు..**

జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాలని స్వయంగా సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చిన పట్టించుకోకుండా బేఖాతార్ చేస్తున్న ఎక్సైజ్ అధికారులు .. గ్రామాల్లో బెల్ట్ షాపులు సంఖ్య రోజు రోజుకి పెరుగుతోన్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. హోటల్, కిరాణా షాపులు బెల్ట్ షాపులుగా తయారవుతున్నా అధికారులు కిమ్మనక పోవడం శోచనీయం. దాంతోపాటుగా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు అధికారుల చేతి తడుపుకు నిదర్శనంగా మారిందని పలువురు ఆరోపిస్తున్నారు. ఈమద్యం పల్లె బతుకులను చిద్ర%శీ% చేయడమే కాక... యువతను పెడ దారి పట్టిస్తుంది. ఇప్పుడైనా పల్లెల్లో బెల్టు షాపులను అరికట్టి మద్యం మాఫియా వ్యాపారానికి చెక్ పెట్టి గ్రామీణుల జీవితాలను కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాలలో మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేస్తున్నారని, మండలంలోనూ మహిళా శక్తి కాంటీన్ ను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సమాఖ్య సభ్యులకు సూచించారు. అలాగే సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నిషేధించి స్టీల్ బ్యాంక్‌ను మండలంలో ప్రారంభించాలని ఆమె తెలిపారు. గ్రామాల వారిగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా చేసిన నిర్మాణ పనుల గురించి కలెక్టర్ మహిళా సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అలాగే మండలంలో సొంత భవనాలు లేని మహిళా సమాఖ్యల జాబితా ఇస్తే తాను ప్రభుత్వానికి పంపిస్తానని ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ప్రభుత్వ భవనాలలో సమావేశాలు నిర్వహించుకుని, సమాఖ్య కార్యకలాపాలను ముందుకు సాగించాలని ఆమె సూచించారు. కొత్త యూనిట్ల గురించి మహిళా సంఘాలకు అవగాహన కల్పించాలని సీసీలను కలెక్టర్ ఆదేశించారు. సమాఖ్య తరపున చేయాల్సినవి చాలా ఉన్నాయని, రెండు నెలల తర్వాత తాను మళ్లీ సమాఖ్య సమావేశానికి వస్తానని, అంతవరకు గ్రామాల వారిగా సంఘం తరపున ఏంఏం చేస్తున్నారో ప్రణాళికను తయారు చేసుకొని రావాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ రాజేశ్వరి, అడిషనల్ డిఆర్డిఓ అంజయ్య, తహసిల్దార్ జయ రాములు,ఎంపీడీఓ శ్రీధర్, డిపిఎం, ఏపిఎం లు, మహిళ సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ

(మొదటిపేజీ తరువాయి)

చేయాలని సూచించారు, కలెక్టర్ బాధావత్ సంతోష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు, అంతకు ముందు కుట్ర చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన జైపాల్ రెడ్డి విగ్రహాన్ని పరిశీలించారు, కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె, సీతారామారావు, ఆర్డీవో శ్రీను నాయక్, డిఎస్పి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్, తహసిల్దార్ ఇబ్రహీం, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## చినుకు పడితే చిత్తడే..!



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి వేళ్ళే ప్రధాన రహదారి చినుకు పడితే చిత్తడిగా మారడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. చిన్నపాటి వర్షానికి రోడ్డంతా గుంతలు ఏర్పడి నీళ్ళు చేరి ప్రయాణికులు,ప్రజలు నరకయాతన పడుతున్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ మొదలు పోలిస్ స్టేషన్ సమీపం వరకు రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారి చిన్నపాటి వర్షానికి చెరువు ను తలపిస్తున్నాయన్ని మండల ప్రజలు వాపోతున్నారు. కొన్ని సందర్భాల్లో బైకులు అదుపుతప్పి కిందపడి గాయాలపాలైన సంఘటనలు చోటు చెసుకున్నాయని వాపోతున్నారు. ప్రధాన రోడ్డు కావడంతో ప్రతి రోజూ అధికారులు కారులలో ప్రయణిస్తూ చోద్యం చూస్తున్నారే తప్ప అధికారులో చలనం లేదన్ని ప్రజలు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా మహారాష్ట్ర, ముంబై,కర్ణాటక,తదితర నగరాలకు నియోజకవర్గం ప్రజలు మరియు ఆయా గ్రామాల ప్రజలు ,పగలు రాత్రి వేళల్లో ప్రయాణికులు నిత్యం రైల్వేస్టేషన్ కు వస్తూ వేళ్ళుతుంటారు. వాహనదారులు, కొత్తవారు రాత్రిలో ఈ రోడ్డు ప్రయాణం ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సి వస్తుందన్నారు. ఈ రోడ్డు నిర్మాణానికి గత కొన్ని నెలల కిందట సుమారు 25 లక్షలు ముంజూరు కాగా అధికారుల నిర్లక్ష్యంతో ఇప్పటి వరకు రోడ్డు నిర్మాణానికి నోచుకోలేదు మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వర్షాకాలం కాబట్టి తాత్కాలికంగా రోడ్డు కు కనీసం మరమ్మతులు పనులు చేసి ప్రయాణికుల ప్రాణాలు కాపాడాలన్ని మండల ప్రజలు కోరుతున్నారు.

## హోం మంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలి

(మొదటిపేజీ తరువాయి)

తలామునకలై ఉన్నాడని మహిళలపై ఏ చిన్న అఘాయిత్యం జరిగిన మహిళా మోర్చా ముందుండి పోరాటం సాగించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని, అధికారంలోకి వస్తే బెల్టు షాపులను ఎత్తివేస్తామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం మద్యం అమ్మకాల ద్వారా ఆదాయాన్ని పెంచుకునే దిశగా ఆలోచిస్తుంది కానీ బెల్ట్ షాపులను ఎత్తివేసే ఆలోచన చేయడం లేదని, ప్రభుత్వం బెల్ట్ షాపులను ఎత్తివేసే వరకు మహిళా మోర్చా ముందుండి పోరాటం సాగించాలని ఆమె పిలుపునిచ్చారు. ఆగస్టు నుంచి జాతీయ పార్టీ ఆదేశం మేరకు ప్రతి నాయకురాలు కూడా పోలింగ్ బూత్ లో అత్యధిక సంఖ్యలో మహిళల సభ్యత్వం చేయించాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోడీ మహిళల కోసం ప్రవేశపెట్టిన స్వచ్ఛభారత్ అభియాన్ , బేటి బచావో బేటి పడావో, గర్భిణీలకు పౌష్టికాహార సరఫరా ద్వారా మాతృత్వ మరణాల తగ్గుదల మహిళా ఉద్యోగులకు 24 వారాల ప్రసూతి సెలవులు, డ్రోన్ దీదీ యోజన చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ తదితర సం సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకువెళ్లి బిజెపి గెలిచేలా కార్యాచరణ తయారు చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. మంగళవారం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో అన్ని రాష్ట్రాలకు న్యాయం జరిగే విధంగా ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం అనవసర విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని గతంలో తెలంగాణకు ఎన్ని నిధులు నరేంద్ర మోడీ మంజూరు చేశారో కాంగ్రెస్ వారు ఆలోచించుకోవాలని కేంద్ర ప్రభుత్వం సహకారం లేకపోతే ఏ రాష్ట్రం కూడా అభివృద్ధి చెందలేదని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ , జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్. లోకనాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి ,మహిళా మోర్చా రాష్ట్ర సహకోశాధికారి ఎన్.జ్యోతి రమణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పి.అలివేలు, మాజీ జిల్లా అధ్యక్షురాలు వారణాసి కల్పన, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శులు సూగూరు లక్ష్మి, అరుణ, కవిత , పద్మమ్మ , బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఏ సీతారాములు ,బండారు కుమారస్వామి , పట్టణాధ్యక్షులు బచ్చు రాము ,ప్రధాన కార్యదర్శులు రాయన్న సాగర్, సూగురు రాము ,పి ఎమ్ రాము, విజయ్, రాఘవేందర్, కేశవులు, తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి : డి.ఎస్పి సత్యనారాయణ.



**ఎర్రవల్లి మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా పచ్చటి మొక్కలతోనే బావి తరాలకు మంచి ఆరోగ్యకరమైన జీవితాన్ని అందించగలమని అందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని డి . ఎస్పి సత్యనారాయణ అన్నారు. బుధవారం డి.ఎస్పి ఇన్స్పెక్షన్‌లో భాగంగా కోదండాపూర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పలు రికార్డులను పరిశీలించిన అనంతరం వన మహోత్సవం లో భాగంగా పోలీస్ స్టేషన్ అవరణ లో మొక్కను నాటారు. ఈ సందర్బంగా డి.ఎస్పి మాట్లాడుతూ పచ్చటి మొక్కలు నాటడమంటే భవిష్యత్ తరాలకు మంచి భవిష్యత్తు ఇవ్వడమే అని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే బాధ్యతను స్వీకరించాలని, నాటడంతోపాటు, వాటి సరంక్షణ బాధ్యతను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలంపూర్ సీఐ రవి బాబు, ఎస్సై స్వాతీ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ 108 టెక్నీషియన్ అవార్డు అందుకున్న శశి కుమార్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ మండలం తాటిపాముల గ్రామానికి చెందిన శశి కుమార్ జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో 108 టెక్నీషియన్ గా గత 10సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్నారు. శశి కుమార్ విధి నిర్వహణలో చాలా చురుకుగా ఉంటూ అత్యవసర సమయంలో గర్భిణీలను అంబులెన్స్ లో తరలించే సమయంలో అంబులెన్స్ లో ఎన్నో నార్మల్ డెలివరీ చేశారు. ఈ సందర్భంగా బుధవారం హైదరాబాద్ లోని 108 ఆఫీసులో సీఈఓ ఖలీద్, ప్రోగ్రాం మేనేజర్ మహబూబ్ చేతుల మీదుగా వనపర్తి జిల్లా నుంచి ఉత్తమ టెక్నీషియన్ గా అవార్డు అందుకున్నారు. వీరితో పాటు గోపాల్పేట మండల కేంద్రానికి చెందిన మహేష్ ఉత్తమ పైలట్ గా అవార్డు అందుకున్నారు. అవార్డు అందుకోవడం పట్ల 108 సిబ్బంది, గ్రామస్తులు ఇరువురికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈఎంఈ రత్నం, ఉదయ్ పాల్గొన్నారు.

## కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రమేష్ నాయక్



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రాన్ని ఐటి రంగంలో అభివృద్ధి పథంలో నడిపించిన గొప్ప నాయకుడు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అని రాజాపూర్ తాజా మాజీ ఎంపీపీ భర్త, మండల గిరిజన నాయకుడు రమేష్ నాయక్ అన్నారు. బుధవారం హైదరాబాదులోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ను కలిసి పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగిన కేటీఆర్.. పార్టీ పటిష్టత కోసం ఎనలేని కృషి చేశారన్నారు. మున్ముందు తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని ఈ సందర్భంగా రమేష్ నాయక్ ధీమా వ్యక్తం చేశారు. పలువురు భారత రాష్ట్ర సమితికి చెందిన మండల నాయకులు, కార్యకర్తలతో కలిసి కేటీఆర్ కు పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## పాటశాల స్థాయిలో ఎన్నికలపై అవగాహన - శ్రీ చైతన్య పాటశాల ప్రిన్సిపాల్ ఎస్ వికే రాజు



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** ప్రజాస్వామ్య విలువ లను కాపాడాల్సిన బాధ్యత యువతపై ఉందని శ్రీ చైతన్య పాటశాల ప్రిన్సిపాల్ ఎస్ వికే రాజు తెలిపారు బుదవారం పాటశాలలో ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా పాటశాల విద్యార్థి నాయకుని ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు ఎన్నికలపై అవగాహన కోసం ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు ఈ ఎన్నికలలో పాటశాల హెడ్ బాయ్. గర్ల్. అదే విధంగా స్పోర్ట్స్ కెప్టెన్ బాయ్. గర్ల్ లను ఎన్నుకునేందుకు 6 నుంచి 10 వ తరగతి వరకు విద్యార్థులు ఉపాధ్యాయులు తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకున్నారు రెండు రోజుల పాటు ప్రచారానికి సమయం ఇచ్చి ఎన్నికలు నిర్వహించామని అన్నారు ప్రజాస్వామ్యంలో ఎన్నికలు కీలక పాత్ర పోషిస్తాయని అందుకే ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును కచ్చితంగా ఉపయోగించుకోవాలని సూచించారు కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీదర్. ఏజియం భాస్కర్ రెడ్డి. గోపి. పీటి రాము. డీన్ తిరుపతయ్య. వేణుగోపాల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## గండీడ్‌లో పోచమ్మ బోనాల సంబరాలు



**గండీడ్ మేజర్ న్యూస్:** గండీడ్ మండల కేంద్రంలో పోచమ్మ బోనాల సంబరాలను ఘనంగా నిర్వహించారు. బుధవారం గ్రామస్తులంతా కలిసి ఊరేగింపుగా వెళ్లి పోచమ్మ గ్రామ దేవతకు బోనాలు సమర్పించారు.గ్రామ యువకులు పోతురాజుల వేషధారణతో నృత్యాలు చేస్తూ భక్తులను అలరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శ్రీనివాస్ రెడ్డి,బాలయ్య, రామచంద్రారెడ్డి,భగవంతు రెడ్డి, జనావర్ధన్ గౌడ్,హరిందర్ రావు,శ్రీధర్, మల్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలుని పనిలో పెట్టుకున్నాడని బైక్ యజమాని పై బాల కార్మిక చట్టం కేసు నమోదు

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం ఏ దుల గ్రామంలో బైక్ మెకానిక్ ఓనర్ జానీ పై అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ నిశాంత్ కుమార్ ఫిర్యాదు మేరకు బాల కార్మిక చట్టం కేసు నమోదు చేసినట్లు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి బుధవారం మండల పరిధిలోని ఏదుల గ్రామంలో ముస్కాన్ టీం గస్తీ చేయుచుండగా మెయిన్ రోడ్డుపై ఉన్న శ్రీ ఆంజనేయ బైక్ మెకానిక్ షాపులో మైనర్ బాలుడు పనిలో పెట్టుకుని పని చేస్తుండగా అతని పట్టుకొని బైక్ యజమాని జానీ పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

## స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని ఎమ్మెల్యేకు వినతి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డికి బుధవారం పిడిఎస్‌యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు రాష్ట్ర నాయకులు సంతోష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని, జాబ్‌క్యాలెండర్ విడుదల చేయాలని కోరారు, యూనివర్సిటీలకు వీసీలను నియమించాలన్నారు, కల్వకుర్తి నియోజకవర్గంలో సిబిఎస్‌సి అనుమతి లేకుండా సిబిఎస్ సి సిలబస్ అని బోర్డు పెట్టుకున్న ప్రవేట్ స్కూల్ లపై చర్యలు తీసుకోవాలని కోరారు, వినతి ఇచ్చిన వారిలో విద్యార్థి నాయకులు మధు, అర్జున్ తదితరులు ఉన్నారు.

## ఉజ్వల భవిష్యత్తుకు దిశగా కేంద్ర బడ్జెట్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఉజ్వల భవిష్యత్తుకు దిశగా కేంద్ర బడ్జెట్ ఉందని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గప్రసాద్ అన్నారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి, రైతులు, మహిళలు, యువత వారి వృద్ధికి తగిన విధంగా నిధుల కేటాయింపులతో భారత ఆర్థిక వ్యవస్థను దేశ హితం కోసం భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని బడ్జెట్ రూపొందించారన్నారు, వ్యవసాయ అనుబంధ రంగాలకు 1.50 లక్షల కోట్లకు పైగా నిధులు కేటాయించడం రైతులు, వ్యవసాయ రంగాల పట్ల నరేంద్ర మోడీ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు, కేంద్ర బడ్జెట్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకుల వ్యాఖ్యలు అర్థరహితమన్నారు, ప్రతిసారి ప్రతిపక్షాలకు కేంద్ర ప్రభుత్వంపై విషం కక్కడం అలవాటుగా మారిందన్నారు, బడ్జెట్ లో మహిళలకు 3 లక్షల కోట్లకు పైగా కేటాయించడం 4 కోట్ల మంది యువతకు ఉపాధి కల్పించేలా బడ్జెట్ ను రూపొందించడం సంతోషకరమన్నారు, దేశహిత బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన కేంద్రమంత్రి నిర్మల సీతారామన్, నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పిడిఎస్యూ జిల్లా అధ్యక్షుడు హరీష్ అక్రమ అరెస్టును ఖండించండి



**ఐజ మేజర్ న్యూస్ :** విద్య రంగ సమస్యలు పరిష్కరించాలని అడిగితే అక్రమంగా అరెస్టు చేస్తారా. గత ప్రభుత్వం లాగానే కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా విద్య రంగం పట్ల, సరైన ప్రణాళికతో లేకపోవడంతోనే ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని కూడా నియమించలేని స్థితిలో ఈ ప్రభుత్వం ఉంది. ఇప్పటివరకు పూర్తి స్థాయిలో పాఠశాలలకు పాఠ్యపుస్తకలు కూడా అందలేదు విద్యార్థుల హక్కులకై, విద్యాభివృద్ధికై జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో విద్య రంగానికి 30% నిధులు కేటాయించలని, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలనీ అడిగితే అర్ధరాత్రి పోలీసులతో అక్రమంగా అరెస్టు చేస్తారా. ఇదేనా కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా పరిపాలన అని మండిపడ్డారు.

## ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి

### - పిఆర్టియుటిఎస్ జిల్లా అధ్యక్షులు సూర్య శ్రీనివాస్ గౌడ్



**లింగాల, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలన్నీ పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తామని తెలంగాణ రాష్ట్ర పిఆర్టియు జిల్లా అధ్యక్షులు సూర్య శ్రీనివాస గౌడ్ అన్నారు. బుధవారం పిఆర్‌టియుటీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఆర్‌టియు ఉపాధ్యాయులకు అండగా నిలిచి సమస్యల సాధన కోసం నిర్విరామంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం వెంబడే కరుబత్యం ప్రకటించాలని, ఉద్యోగులకు హెల్త్‌కార్డు మీద నగదు చికిత్స అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సభావత్ బిక్ష నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పురుషోత్తం, అంజిలాల్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బషీర్ అహ్మద్, జిల్లా నాయకులు హరికృష్ణ, రామస్వామి, పర్వతాలు, శంకరయ్య ఉపాధ్యాయ మిత్రులు పాల్గొన్నారు.

# సీజినల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

### - జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా కె సుధాకర్ లాల్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జిల్లా కలక్టరేట్ ప్రాంగణంలోని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులతో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా. సుధాకర్ లాల్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాదులైన మలేరియా, డెంగ్యూ , టైఫాయిడ్ తదితర వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున, సీజనల్ వ్యాధుల నివారణకు ప్రతి ఒక్కరికి అవగహన కల్పించాలని వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు రేపటి నుండి ఇంటి ఇంటికి వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహించాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులందరూ విధుల నిర్వహణలో అలసత్వం ప్రదర్శించవద్దని, సమయపాలన పాటించి, బాధ్యతతో మెలగాలని ప్రజలకు నిత్యము అందుబాటులో ఉండాలన్నారు. జ్వర%శీ% పీడిత లక్షణాలు ఉన్న వారందరూ మీ దగ్గరలోని ఆరోగ్యకేంద్రమునకువెళ్ళి వ్యాధి నిర్ధారణకు రక్తపరీక్షలు చేయించుకోవాలనీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలందరూ దోమకాటుకు గురి కాకుండా దోమ తెరలలో నిద్రించాలి. ఇంటి ద్వారాలకు, కిటికీలకు మెశ్ లను బిగించుకోవాలని తెలిపారు. పిల్లలకు పూర్తిగా శరీరమును కప్పి ఉంచే దుస్తులను వేయాలి, సాయంత్రవు వేళలలో 6 గం?ల నుండి 7 గం?ల మధ్య ఇంటి ద్వారాలు, కిటికీలు మూసి ఉంచాలి, దీని వల్ల ఇంటిలోనికి దోమల ప్రవేశమును కొంత మేరకు నియంత్రించవచ్చును. సెప్టిక్ ట్యాంకు గాలి గొట్టాలకు జాలీలు అమర్చుకోవాలి, పాత టైర్లు, తాగేసిన కొబ్బరి బోండాలు, వాడకంలో లేని రోళ్ళు, డిస్పోజబుల్ టీ కప్పులు, గ్లాసులు మొదలగు వాటిని ఆరుబయట ఉంచరాదు, అందులో నీరు చేరి దోమల పెరుగుదలకు దోహదవడుతాయి కాబట్టి ప్రతి ఒక్కరూ వారంలో ఒకరోజు డ్రై డే కచ్చితంగా పాటించేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా వెంకట్ దాస్, ప్రోగ్రామ్ అధికారులు డా. రవి కుమార్, డా. శ్రీనివాసులు, డా. బీమా నాయక్,డా.రాధిక, డా. కృష్ణ మోహన్ డా. ప్రదీప్, డా. ప్రవలిక జిల్లాల్లోని అన్ని ప్రాథమిక అరోగ్య కేంద్రాల వైద్య అధికారులు పాల్గొన్నారు

## పార్లమెంటు బడ్జెట్‌లో తెలంగాణకు మొండిచేయి

### - తెలంగాణపై వివక్ష చూపడం తగదు - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తిని అమృత్ రెడ్డి



**బిజినపల్లి మేజర్‌న్యూస్:** పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు ఎలాంటి బడ్జెట్ ప్రవేశ పెట్టకపోవడం తెలంగాణపై కక్ష సాధింపు చర్యగా అభివర్ణించవచ్చని కేంద్రం మొండి వైఖరిని విడనాడి తెలంగాణకు నిధులు ప్రవేశపెట్టాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తిని అమృత్ రెడ్డి డిమాండ్ చేశారు బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందన్న దురుద్దేశంతో బిజెపి ప్రభుత్వం తెలంగాణకు బడ్జెట్ లో మొండిచే చూపెట్టిందని ఎద్దేవా చేశారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణకు ప్రధాని కాదా అని ప్రశ్నించారు అన్ని రాష్ట్రాలకు ప్రధానమంత్రి అయిన మోడీ ప్రతి రాష్ట్రానికి ఎంతో కొంత బడ్జెట్ను కేటాయించిన మోడీ ప్రభుత్వం తెలంగాణను ఎందుకు చిన్న చూపు చూస్తుందని తెలంగాణలో ఉన్న బిజెపి ఎంపీలు నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు 8 మంది ఎంపీలు ఉన్న పార్లమెంటులో ఎందుకు ప్రశ్నించారని అన్నారు సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి పేదోడికి సంక్షేమ ఫలాలు అందుతాయని నాగర్కర్నూల్ నియోజకవర్గానికి ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి పేదోడికి సంక్షేమ ఫలాలు అందజేస్తామని ధీమా వ్యక్తం చేశారు ఆగస్టు 15 లోపు 2 లక్షల రుణమాఫీ చేసి తీరుతామని కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చి ఇచ్చిన మాట ప్రకారం లక్ష రూపాయల లోపు రుణమాఫీని చేసి మాట నిలబెట్టుకున్నామని 15 లోపు రెండు లక్షల రుణమాఫీ చేయడం ఖాయమని భీమా వ్యక్తం చేశారు త్వరలోనే డబల్ బెడ్ రూమ్ ఇల్లు పెన్షన్లు వంటి సంక్షేమ పథకాలు ప్రారంభించడం ఖాయమని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనార్టీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ముక్తార్ పాషా కత్తె ఈశ్వర్ మస్కూరి బంగారయ్య జగ్గనిరామకృష్ణ తదితరులు ఉన్నారు

## గ్రామంలో నెలకొన్న పలు ప్రజాసమస్యలపై వినతి : శివ వర్మ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి



**కొల్లాపూర్ మేజర్ న్యూస్:** కొల్లాపూర్ మండల కేంద్రంలో గల యన్మన్ బెట్ల గ్రామం లో నెలకొన్న పలు ప్రజా సమస్యలపై నేడు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అధ్యయనం చేసి గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులుకి వినతిపత్రం అందజేయడం జరిగింది. సిపిఎం పార్టీ కొల్లాపూర్ మండల కార్యదర్శి బి శివవర్మ, యన్మన్ బెట్ల గ్రామ కార్యదర్శి జల్లాపురం సురేందర్ మాట్లాడుతూ గ్రామంలో గత ఎన్నో ఏళ్లుగా వీరమనాయిని చెరువుకు సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి ఆ చెరువుకు తక్షణమే సాగునీరందించి ఆ చెరువు కింద ఉన్న సుమారు 200 ఎకరాల పైచిలుకు సాగు భూములకు చివరి ఆయకట్టు వరకు నిరందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేయించి ఇవ్వాలని అన్నారు. అలాగే అన్ని వార్డుల్లో సిసి రోడ్లు వేయాలి, డ్రైనేజీ వ్యవస్థ నిర్మించాలి, రోడ్లపై మురుగునీరు పారకుండా చర్యలు తీసుకోవాలి, మంచినీటి ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచాలి, ధరణిలో పెండింగ్ భూ సమస్యలు పరిష్కరించాలి, లవాణి పట్టా భూములకు ఆన్లైన్లో పట్టా మార్పిడి చేయాలి, వర్షాకాలంలో ప్రజలకు అనారోగ్య సమస్యలు రాకుండా దోమలకు ఫాగ్ స్ప్రే ప్రతిరోజు చేయాలని వారు ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శినీ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎండి సలీం నాయకులు వెంకటేష్ గౌడ్, రమేష్, వెంకటస్వామి,తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పిఆర్‌టియుటీఎస్ సంఘ సభ్యత్వ నమోదు



**ఐజ మేజర్ న్యూస్ :** అయిజ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు ఐజ, కేజీబీవీ అయిజ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉత్తనూరు, ప్రాథమిక పాఠశాల ఉత్తనూరు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మేడికొండ ప్రాథమిక పాఠశాల మేడికొండ ప్రాథమిక పాఠశాల ఎస్సీ మేడికొండ పాఠశాలలో ప్రోగ్రెసివ్ రికగ్నైస్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. లిఈరోజు చేసిన 70 సభ్యత్వాలలో 70 క్రియాశీలక సభ్యత్వాలు చేయడం జరిగింది. క్రియాశీలక సభ్యత్వం ద్వారా ప్రతి సభ్యునికి లక్ష రూపాయల ఇన్సూరెన్స్ సదుపాయం లభిస్తుంది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పచ్చర్ల తిమ్మారెడ్డి మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయ బదిలీలు పదోన్నతులు జరగడంతో ఉపాధ్యాయులు సంతోషంగా ఉన్నారని ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపడం జరిగింది, షెడ్యూల్ ఇప్పించడంలో సంఘం పెద్దన్న పాత్ర పోషించింది. వారం రోజుల్లో మిగిలిపోయిన లెఫ్ట్ ఓవర్ వేకెన్సీస్ కు పదోన్నతులు రాబోతున్నాయి అని తెలిపారు. జిఓ 317 బాధితుల ఉపాధ్యాయులు త్వరలోనే వారి సొంత జిల్లాకు వెళ్తారని తెలపడం జరిగింది పెండింగ్‌లో ఉన్న డిఏలను త్వరగా ప్రభుత్వం స్పందించి డిఏ ఉత్తర్వులు ఇవ్వాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఐజ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఎం రవి, యు నాగరాజ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు డి.ఎబేలు, రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మిరెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు శివ శంకర్ రెడ్డి, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఊరడమ్మ బోనాలు

**కోస్గి మేజర్ న్యూస్:** పట్టణంలో వెలసిన ఊరడమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు.బుధవారం పట్టణంలో ప్రజలు ఊరడమ్మకు బోనాలు,కోళ్లు,మేకల తో మొక్కులు తీర్చుకున్నారు. భోజనం ప్రకృతి. బోనం వికృతి. బోనం అంటే భోజనం. జానపదులు తమకు ఇష్టమైన గ్రామదేవతలకు సమర్పించే నైవేద్యమే బోనం. దీన్ని కొత్తకుండలో వండి ప్రదర్శనగా వెళ్లి గ్రామదేవతలకు భక్తిప్రపత్తులతో సమర్పిస్తారు. చిన్నముంతలో పానకం పోస్తారు. దానిపై దివ్వే పెట్టి బోనంజ్యోతి వెలిగించి జాతర కన్నులపండుగా నిర్వహిస్తారు. వేటపోతు మెడలో వేపమండలుకట్టివ్యాధి నిరోధకశక్తిని పెంచే పసుపు కలిపిన నీరు, వేపాకుల్ని చల్లుకుంటూ భక్తులు ఊరేగింపుగా గ్రామదేవతల ఆలయాలకు తరలివెళ్లి బోనాలు సమర్పిస్తారు. బోనాల సమర్పణ వల్ల దేవతలు శాంతించి అంటువ్యాధులు రాకుండా కాపాడుతారని ప్రజల విశ్వశిస్తారు. గ్రామ ప్రజాప్రతినిధులు, మహిళలు పెద్దఎత్తున ఊరడమ్మ దేవతను దర్శించారు.

## నమ్ముకున్న వారికీ ఎప్పుడు అండగా ఉంటా : మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**రేవల్లి మేజర్‌న్యూస్:** మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తనని నమ్ముకున్న వారికి ఎల్లపుడు కూడా అండగా ఉంటా అని మరో సారి నిరూపించు కున్నారు. మండల కంద్రం రేవల్లి గ్రామానికి చెందిన బీరం కృష్ణారెడ్డి భార్య బీరం కృష్ణమ్మకి పది రోజుల క్రితం కాలు ఫ్రాక్చర్ అయ్యి ఆపరేషన్ జరిగి ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు. అలాగే పబ్బతి పర్వతాలుకి వారం క్రితం బిజినపల్లి దగ్గర బైక్ ఆక్సిడెంట్ అయ్యి చెయ్యికి, ముక్కుకు ఫ్రాక్చర్ అయ్యి ఆపరేషన్ జరిగింది. విషయలు తెలుసుకున్న మాజీ మంత్రి రేవల్లి గ్రామానికి వచ్చి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు భరోసా నిచ్చారు. భారాసా పార్టీని, నమ్ముకొని తనతో పని చేసే వారిని ఎప్పుడు మర్చిపోనని, వారికి అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిస్కారం కోసం అండగా నిలుస్తానని తెలిపారు. శివరాం రెడ్డి, ఖాజా, అబ్బాస్,అంకూరి కృష్ణయ్య, నారంరెడ్డి, బాయి మల్లేష్, దాసరి బంగారయ్య, ముష్టి నిరంజన్, జబ్బు నిరంజన్, గడ్డలా నిరంజన్, నాగి రెడ్డి, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు

## పేట బస్ డిపోలో ప్రమాద రహిత వారోత్సవాలు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** నారాయణపేట బస్ డిపోలో బుధవారం నుండి ఈ నెల 30 వరకు ప్రమాద రహిత వారోత్సవాలు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి విశిష్ట అతిథిగా నారాయణపేట ఎంవిఐ బోధి శ్రీభూపతి హాజరై ప్రమాదాలు జరగకుండా వాటి నివారణ గురించి అమూల్యమైన సందేశాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు, మెకానిక్ లతో పాటు ఆర్టిసి ఉద్యోగులందరూ కూడా పెద్ద సంఖ్యలో పాల్గొనీ విజయవంతం చేయడం జరిగిందని డిపో మేనేజర్ లక్ష్మి సుధా ఒక ప్రకటనలో తెలిపారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం - డిఆర్‌డిఓ అడిషనల్ కలెక్టర్ నర్సింగరావు



**వడ్డేపల్లి మేజర్ న్యూస్:** చెట్లే ప్రజలకు జీవనాధారం అని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని జోగులాంబ గద్వాల జిల్లా డిఆర్‌డిఓ అడిషనల్ కలెక్టర్ నర్సింగరావు కోరారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహెూత్సవ ఉత్సవాలలో భాగంగా వడ్డేపల్లి మండల పరిధిలోని జులకల్ గ్రామంలో జులకల్ గ్రామ స్టేజి నుంచి శివాలయం వరకు ప్రధాన రహదారి రాయచూర్ రోడ్డుకు ఇరువైపులా పంచాయతీ కార్యదర్శి నరేంద్ర ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా డిఆర్డిఓ అడిషనల్ కలెక్టర్ నర్సింగరావు పాల్గొని మొక్కలు నాటి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరు చెట్లు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. మొక్కలలో ఆయుర్వేద మొక్కలు ఉన్నాయని, ఎవరికి తగినట్లు వారు నాటుకొని పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ఎంపీడీవో రమేష్ ఐకెపి ఎపిఎం మహేష్ ఈజీఎస్ ఏపిఓ కుమార్ టెక్నికల్ అసిస్టెంట్ మహేశ్వర్ రెడ్డి ఐకెపి సీసీ ప్రకాశం ఫీల్డ్ అసిస్టెంట్ రాజకుమార్ ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## భారత్ మాల బాధితులకు నష్టపరిహారం పెంచి ఇవ్వాలి



**మాగనూరు మేజర్‌న్యూస్ :** మాగనూరు, గుడెబల్లూర్ గ్రామా శివారులోని రైతుల భూములు భారత్ మాల ప్రాజెక్టులో కోల్పోవడం వల్ల ప్రభుత్వం బాదితులకు ఇచ్చే నష్టపరిహారం పెంపు కొరకు హైదరాబాద్ కోర్టు కౌన్సిల్లో దావా వేస్తామని రైతులు తెలిపారు. బుధవారం రోజు మాగనూరు శివారులోని నల్లగట్టు మారెమ్మ దేవాలయ ఆవరణలో భారత్ మల ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న బాధితులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారము చాలా తక్కువ ఇవ్వడం జరుగుతుందని మాకు సరియైన నష్ట పరిహారం ఇవ్వడం కోసం హైదరాబాద్ కోర్టు కౌన్సిల్లో దావా వేస్తున్నామని బాధిత రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు కృష్ణయ్య, గోవర్ధన్ గౌడ్, వెంకటయ్య గౌడ్, మహాదేవ్, బింగి అంజప్ప, రైతులు తదితరులు పాల్గొన్నారు

## ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కల్పించి రైతులను ప్రోత్సహించాలి

### - జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



**ఎర్రవల్లి మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా బుధవారం జిల్లా కలెక్టర్ ఎర్రవల్లి మండలం బీచుపల్లిలోని టి.జి. ఆయిల్ ఫెడ్, ఆయిల్ ఫామ్ నర్సరీ, ఆయిల్ ఫాంను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నర్సరీలోని ఆయిల్ ఫాంమొక్కలను పరిశీలిస్తూ మొక్కల సేకరణ, వాటిని నాటడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నీటి పారుదలతో పాటు సాగుకు సంబంధించిన వివరాలను సంబంధితులయో అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం జిల్లాకు టార్గెట్ 2 లక్షలు మొక్కలు అవసరమని, సంవత్సరం నుండి రెండున్నర సంవత్సరాల మొక్కలు అందుబాటులో ఉన్నాయని, ఇంత వరకు 36,000 మొక్కలు రైతులకు పంపిణి చేశామని ఇంకను 63,000 మొక్కలు నర్సరీలో అందుబాటులో ఉన్నట్లు నిర్వాహకులు కలెక్టర్ కు వివరించారు. అలాగే నర్సరీలోని కల్లింగ్ మొక్కల వివరాలు సాగులో తీసుకుంటున్న జాగ్రత్తలు, మెళకువలు, ఎరువుల యాజమాన్యం, మొక్కల సంరక్షణ, కలుపు నివారణ, నీటి వసతి, ఇతర అంశాల గురించి వారు కలెక్టర్ కు తెలియజేశారు. ఆయిల్ పామ్ తో పాటు వివిధ రకాలకు చెందిన అంతర పంటలను కూడా సాగు చేసి దీని ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటిన తరువాత నాలుగో సంవత్సరం నుంచి దిగుబడులు ప్రారంభం అవుతాయని, 30సంవత్సరాల వరకు ఈ మొక్క దిగుబడి ఇస్తూ రైతులకు ఆదాయాన్ని ఇస్తుందన్నారు. ప్రభుత్వం కూడా ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తూ పెద్ద ఎత్తున రాయితీలను ఇస్తుందన్నారు. రైతులు ఆయిల్ ఫాం సాగు చేసుకునేలా వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో ప్రచారం చేసి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. స్వల్ప పెట్టుబడితో అధిక ఆదాయాన్నిచ్చే ఆయిల్ ఫాం సాగు విషయంలో ప్రభుత్వం చేపడుతున్న ప్రత్యేక చర్యల గురించి గ్రామాల్లో ప్రతి రైతుకూ అవగాహన కల్పించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కొండపేట గ్రామంలో ఒక రైతు యొక్క ఆయిల్ ఫాం తోటను సందర్శించారు. ఆయిల్ ఫాం తోట సాగు పద్ధతులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించి, ఆ రైతుతో సాగు మరియు డ్రిప్ ఇరిగేషన్ పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. తిమ్మాపూర్‌లోని జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో మెగా అయిల్ ఫామ్ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా మరో ఆయిల్ పాం తోటను సందర్శించి, అక్కడ ఓ మొక్కను నాటారు. "ఆయిల్ పాం సాగుతో రైతుల ఆర్థికస్థితిలో పురోగతి వస్తుందని తెలిపారు. మునగాల గ్రామ శివారులోని మూడు సంవత్సరాల ఆయిల్ పాం తోటను, షాబాద్ గ్రామంలో ఉన్న నాలుగు సంవత్సరాల ఆయిల్ పాం తోటను కలెక్టర్ పరిశీలించారు. తోటలోని గెలల సేకరణ, హార్వెస్టింగ్ విధానాలను పరిశీలించి రైతులకు ఆయిల్ పాం సాగుపై మరింత అవగాహన కల్పించడంపై దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన వన శాఖ అధికారి అక్బర్ అలీ, నర్సరీ ఇంచార్జ్ చంద్ర శేఖర్, అన్ని మండలాల ఉద్యాన వన శాఖ అధికారులు, టి.జి ఫెడ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కాయకల్ప బృందం



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిని బుధవారం కాయకల్ప బృందం సందర్శించారు. ఆసుపత్రి నాణ్యత ప్రమాణాలలో భాగంగా కాయకల్ప ఎక్స్టర్నల్ అసెస్మెంట్ టీం తరపున డాక్టర్ యాదయ్య, శైలజ, విజయలక్ష్మి, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివరాంతో కలిసి అన్ని విభాగాలను క్షుణ్ణంగా తిరిగి పరిశీలించి ఆసుపత్రిలో అందుతున్న సేవలను రోగులతో మాట్లాడి విషయాలు తెలుసుకున్నారు. కాన్పు గది, ఆపరేషన్ గది, అత్యవసర విభాగం, లేబరేటరీ, ఓపి విభాగం,మార్చురీ విభాగము, మేకనైజ్డ్ లాండ్రీ విభాగము, డయాలసిస్ యూనిట్, ఫార్మసీ, డైట్ విభాగాలను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు, ఆస్పత్రి ఆవరణలో ప్రకృతి సహజ సంపదను తగువిధంగా వాడు కోవాలని వీలై నంతా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు, జనరల్ వేస్టేజ్ ను డి కంపోస్ట్ గుంతలు తయారు చేసుకొని వాటినుంచి వచ్చే వ్యర్థాన్ని ఎరువుగా వాడి ఆసుపత్రిలో ఉన్న మొక్కలకు ఉపయోగించుకోవాలన్నారు, సూర్య రష్మీ ద్వారా సోలార్ సిస్టం ఏర్పరచుకొని, వీలైనంతగా ప్లాస్టిక్ వస్తువులను ఆస్పత్రి ఆవరణలో వాడకూడదని సూచించారు, బయో మెడికల్ వేస్ట్ ని డిస్పోస్ చేసే విధంగా తగు రంగుల చెత్త డబ్బాలను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా వాడాలని తెలిపారు, స్కూల్స్, కాలేజీ, హాస్టల్స్ లలో ఆరోగ్యంగా ఉండడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో అనే విషయాలను విద్యార్థులకు బోధించే కార్యక్రమాలను చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్వాలిటీ మేనేజర్ సంతోష్ కుమార్, ఆసుపత్రి వైద్యులు డాక్టర్ స్వర్ణలత, డాక్టర్ యశోద, డాక్టర్ విష్ణు, డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ పాండురంగా, డాక్టర్ షకీల్, దంత వైద్యురాలు డాక్టర్ స్వప్న, నర్సింగ్ సూపర్డెంట్ ప్రభావతి, హెడ్ నర్సులు జాయిమేర్సి, సునీత, బాలమణి, స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్ ఫార్మసిస్టులు జూనియర్ అసిస్టెంట్, శానిటేషన్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నోట్ పుస్తకాలు పంపిణీ చేసిన విద్యా స్వేచ్ఛ ఫౌండేషన్



**మక్తల్ మేజర్ న్యూస్ :** హైదరాబాద్ విద్యా స్వేచ్ఛ ఫౌండేషన్ వారు మక్తల్ మండల పరిధిలోని చిట్యాల పసుపుల పాఠశాలల్లో చదువుతున్న దాదాపు రెండు వందల మంది ప్రాథమిక స్థాయి విద్యార్థిని విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్సిల్స్, స్లేట్స్, పెన్స్‌ను ఫౌండేషన్ ఆర్గనైజర్ వాసుదేవరావు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.సవితల చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులకు కావలసిన నోటు పుస్తకాలు పెన్సిల్స్ అందించినందుకు విద్యాస్వేచ్ఛ ఫౌండేషన్‌కికృతజ్ఞతలు తెలియజేశారు. ఫౌండేషన్ ఆర్గనైజర్ వాసుదేవరావు మాట్లాడుతూ మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర మొత్తంలో ఎన్నో స్కూళ్లలో పాఠశాలకు చదువుకునే పిల్లలకు కావలసిన సౌకర్యాలను కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, పిల్లలు రోజువారీగా బడికి వచ్చి టీచర్లు చెప్పిన పాఠాలు విని బాగా చదువుకోవాలని, పాఠశాలకు ఇంకేమైనా అవసరమైన వసతులు ఉంటే ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం మాకు తెలియజేస్తే వాటిని కల్పించేందుకు శాయశక్తుల కృషి చేస్తామని వాసుదేవరావు అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు 'విదుర్ కుమార్, రవీందర్ రెడ్డి, వరలక్ష్మి, జ్యోతి,లతో పాటు విద్యా స్వేచ్ఛ ఫౌండేషన్ ప్రతినిధులు లక్ష్మణ్, నితిన్, విజయ్, చంద్రశేఖర్లు పాల్గొన్నారు.

## మైనార్టీల స్కాలర్షిప్, పీజురీయింబర్సు మెంట్ విడుదల చేయాలి

### - త్వరలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతాం - మిల్లీమహాజ్ మహబూబ్ నగర్ కన్వీనర్ తఖీ హుస్సేన్



**పాలమూరు మేజర్ న్యూస్ :** దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి తన హయాంలో మైనార్టీల కోసం స్కాలర్షిప్, ఫీజురీయింబర్సుమెంట్ ఏర్పాటుచేసి లక్షలాది మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారని మిల్లీమహాజ్ మహబూబ్ నగర్ కన్వీనర్ తఖీ హుస్సేన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో మైనార్టీ విద్యార్థుల ఫీజు రీయింబర్సుమెంట్, స్కాలర్షిప్‌లు విడుదల చేయలేదని, దీంతో అసెంబ్లీఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకుందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే విడుదల చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నెలలు గడిచినా ఇప్పటి వరకు తన హామీని నిలబెట్టుకోలేదన్నారు. ఫీజారీయింబర్సుమెంట్, స్కాలర్షిప్ లు విడుదల కాకపోవడంతో ఉన్నత చదువుల కోసం వెళ్లే మైనార్టీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పీజురీయింబర్సుమెంట్, స్కాలర్షిప్ పెండింగ్ బిల్లులు ప్రభుత్వం నుంచి రాకపోవడంతో చాలా కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, దీంతో ఉన్నత చదువుల్లో అడ్మిషన్లు పొందలేకపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పెండింగ్ లో ఉన్న కళాశాలల యజామాన్యాల బిల్లులు చెల్లించాలని లేదా ఆయా ఉన్నత చదువుల్లో అడ్మిషన్లు తీసుకునేలా ప్రభుత్వం జీవో జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమస్యను సీఎం రేవంత్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళుతామన్నారు. మైనార్టీ విద్యార్థుల సమస్య పరిష్కారం కోసం త్వరలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. చీఫ్ ప్యాట్రన్ అన్వర్ పాషా మాట్లాడుతూ మైనార్టీలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. మైనార్టీ విద్యార్థుల సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో కో కన్వీనర్లు మిర్జా ఖుద్దూస్ బేగ్, హాపిజ్ ఇద్రీస్, నూరుల్ పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం
25 జూలై 2024

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర యువ నాయకులు మాజీ ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం వనపర్తి పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ పట్టణ పార్టీ కార్యాలయం సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్వగృహంలో కేటీఆర్ జన్మదిన వేడుకలను కేక్‌కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. గులాబి సైనికులు ఆనందోత్సవాలతో కేకును కట్ చేసి ఘనంగా ఉత్సవాలు జరుపుకున్నారు. అనంతరం వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రేడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, మాజీ మున్సిపల్ చైర్మన్ వాకిటి శ్రీధర్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పలుస రమేష్ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు బి లక్ష్మయ్య, బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మున్సిపల్ కౌన్సిలర్ బండారు కృష్ణ, నీలా స్వామి, సూర్యావంశం గిరి, ఉంగ్లం తిరుమల్, స్టార్ రహీం, సునీల్ వాల్మీకి, దేవర్ల నరసింహ్మా, యుగంధర్ రెడ్డి, నందిమల్ల రమేష్, నందిమల్ల రవి, మురళీ సాగర్, గొర్ల బాలయ్య, నక్క మహేష్, సిరిగిరి మన్యం, ఇంతియాజ్, లోకాజీ రావ్, గోర్ల చెంద్రయ్య, కవిత, నందిమల్ల సుబ్బు, బాలరాజు, దేశి వెంకటేష్, పసుపుల చంద్రయ్య, గంధం కృష్ణయ్య, ఆరిఫ్, ఏకే పాషా, గొర్ల రామచంద్రయ్య, పసుపుల చంద్రయ్య, అలీం, టవేరా శ్రీను, తోట శ్రీను, సత్యం, అఖిలేందర్, జోయెబ్, గోనోజు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.






























**పట్టణ పార్టీ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో..** కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా పట్టణ పార్టీ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదట పట్టణ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్, పట్టణ పార్టీ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్‌లు మాట్లాడుతూ మలిదశ ఉద్యమంలో రాష్ట్ర సాధన కోసం కె.టి.ఆర్ ప్రాణాలకు తెగించి ఉద్యమం చేశారని, మా భవిష్యత్తు తరాల నాయకుడు ప్రజల సమస్యల ఎప్పటికప్పుడు ఖండిస్తూ ప్రభుత్వంపై యుద్ధం చేస్తున్న కె.టి.ఆర్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, గ్రంథాలయ మాజీ చైర్మన్ బి.లక్ష్మయ్య, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, ప్రధాన కార్యదర్శి పరంజ్యోతి, కౌన్సిలర్ బండారు కృష్ణ, నాయకులు ఉంగ్లమ్ తిరుమల్, నీలస్వామి, సూర్యవంశపు గిరి, స్టార్ రహీమ్, సునీల్ వాల్మీకి, దెవర్ల నరసింహ, యుగంధర్ రెడ్డి, నందిమల్ల రమేష్, మురళీ సాగర్, నందిమల్ల రవి, కవిత, జోహేబ్, శిరిగిరి మన్నెం, అరీఫ్, పాషా, గొర్ల బాలయ్య, చంద్రయ్య, అఖిలేందర్, నందిమల్ల సుబ్బు, లోకాజీ, నక్క మహేష్, ఇంతియాజ్, అలీం, టి.శ్రీను, సత్యం ,రవి, వజ్రాల రమేష్, తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**జడ్చర్ల మేజర్ న్యూస్ :** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారకరామారావు (కేటిఆర్) జన్మదిన వేడుకలు జడ్చర్లలో ఘనంగా నిర్వహించారు. బుధవారం జడ్చర్ల అంబేద్కర్ విగ్రహం దగ్గర కేక్ కట్ చేసి టపాయకాయలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, పార్టీ అధ్యక్షులు రఘుపతిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పిట్టలమురళి, మూడా మాజీ డైరక్టర్ ఇమ్ము, సర్పంచ్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రణిల్ చందర్, కౌన్సిలర్లు ప్రశాంత్ రెడ్డి, సతీష్ ముదిరాజ్, నాయకులు బాదేపల్లి రంజిత్ బాబు, బీకేఆర్ నర్సింహా, కిరణ్, మహమూద్, రాంమోహన్, బాలు, మురళి తదితరులు పాల్గొన్నారు.

**నారాయణపేట టౌన్ మేజర్‌న్యూస్:** జిల్లాలోని బి.ఆర్.ఎస్. జిల్లా పార్టీ కార్యాలయంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర బి.ఆర్.ఎస్. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్టింగ్ వేడుకలను ఘనంగా జరిపారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణ బి.ఆర్.ఎస్.పార్టీ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా పార్టీ కార్యాలయంలో ఆవరణలో మొక్కలను నాటారు.

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు బుధవారం మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వృద్ధాశ్రమంలో 25 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు, అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్యం, ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ శివరాం, మండల బిఆర్ఎస్వి అధ్యక్షుడు దారమోని గణేష్, వట్టెపు కిషోర్, దొక్క లింగం, అల్లుడు కృష్ణ, తాళ్ల సురేష్, భీమయ్య, నాగరాజు రామకృష్ణ ,సిద్ధు, బాలరాజు ,గణేష్, తదితరులు ఉన్నారు.

**కోస్గి మేజర్ న్యూస్:** తెలంగాణ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారకరామారావు జన్మదినం సందర్భంగా స్థానిక బారాస నాయకులు పట్టంలోని తొమ్మిదో వార్డులో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం నాడు విద్యార్థులకు నోట్ బుక్కులు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు శాసం రామకృష్ణ, వెంకట్ నర్సిములు, కౌన్సిలర్ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి కెసిఆర్ ఆద్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలు ఎంతో అభివృద్ధి చెందాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చైతన్య గౌడ్, బుగ్గప్ప తదితరులు పాల్గొన్నారు.

**ఐజ మేజర్ న్యూస్ :** కల్వకుంట్ల తారకరామారావు జన్మదినం సందర్భంగా అలంపూర్ నియోజకవర్గం ఐజ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు బ్రెడ్లు పంపిణిని అలంపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకురాలు ప్రేమలత పల్లయ్య చేశారు. మీకు ఆయురారోగ్యాలు ఎల్లవేళలా చల్లగా ఉండాలి అని ఆకాంక్షిస్తు అలంపూర్ నియోజకవర్గం ప్రజల పక్షాన జన్మదినం శుభాకాంక్షలు తెలుపుతున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమం లో చిన్న, రాజు, ఆనంద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**మక్తల్ మేజర్ న్యూస్** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు జన్మదినంను పురస్కరించుకొని బుధవారం రోజు పట్టణంలోని మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి నివాసంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు కే.శ్రీనివాస్ గుప్తా, పి.నరసింహగౌడ్ మండలఅధ్యక్షుడు ఏ. మహిపాల్ రెడ్డి,పట్టణ పార్టీ అధ్యక్షుడు చిన్న హనుమంతు ఆధ్వర్యంలో కేకు కట్ చేసి ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు అనంతరం పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్వర్ హుస్సేన్ జుట్లశంకర్, చందాపురం అశోక్ కుమార్ గౌడ్,శివారెడ్డి, జుట్లసాగర్,మహమ్మద్ పాషా,శేఖర్ రెడ్డి, నరసింహయాదవ్, ఈశ్వర్ యాదవ్,సత్యనారాయణ గౌడ్,తిరుమలేష్ గౌడ్, సుధాకర్ రెడ్డి,నరసింహ, హనుమంతు,బాలరాజు, బాలప్ప తదితరులు పాల్గొన్నారు

**అచ్చంపేట మేజర్ న్యూస్:** బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలను బుధవారం అచ్చంపేట పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద అచ్చంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు జన్మదిన వేడుక సందర్భంగా పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రమేష్ రావు, కుత్బుద్దీన్, పార్టీ నాయకులు అమీనొద్దీన్, శంకర్ మాదిగ, గంట్ల సురేష్, చింత చందు, ఖలీల్ ఖాన్, పానుగంటి కరుణాకర్, రేణయ్య, సోషల్ మీడియా ఇన్చార్జి పిల్లి బాలరాజు, జానీ, జిమ్ రాజు, పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**గోపాలపేట మేజర్‌న్యూస్:** గోపాలపేట మండలంలో సిరిసిల్ల ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్వి రాష్ట్ర నాయకులు శ్రావణ్ కుమార్ సోషల్ మీడియా మండల కన్వీనర్ శివకుమార్ పులేందర్ ఓంకార్ యాదగిరి మునేష్ లోకేష్ మన్సూర్ నరేందర్ బాలరాజు తదితరులున్నారు

**బిజినపల్లి మేజర్ న్యూస్:** టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు జన్మదిన వేడుకలను బుధవారం నాడు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాబోయే రోజులలో తెలంగాణ రాష్ట్రానికి కేటీఆర్ కాబోయే ముఖ్యమంత్రి అని ఆయన అన్నారు పేద ప్రజల ఆశాజ్యోతి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం గత పది సంవత్సరాలు ఎంతో కృషి చేశాడని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు నెల్లికంటి మహేశ్వర్ రెడ్డి. తిరుపతి రెడ్డి. కురుమయ్య. నరసింహారెడ్డి. కృష్ణయ్య. శ్రీనివాసులు. పర్వతాలు. బాలస్వామి. ఆనంద్ రెడ్డి .సాయి. రిజ్వాన్. తదితరులు ఉన్నారు

**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** మాజీ ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు 48వ జన్మదినం సందర్భంగా పట్టణ పార్టీ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ ఆధ్వర్యములో ఘనంగా నిర్వహించారు. మొదట పట్టణ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి యువజన నాయకులు వజ్రల రమేష్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్స్ పంపిణీ చేశారు.

## కుటుంబ కలహాలతో కృష్ణనదిలో దుకేందుకు యత్నించిన మహిళ



**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా కుటుంబ కలహాలతో ఓ మహిళ బీచుపల్లి పుష్కర ఘాట్ దగ్గరకు వచ్చి నదిలో దూకి చనిపోయేందుకు యత్నించిన సంఘటన చోటు చేసుకుంది. ఇటికల ఎస్సై వెంకటేష్ కథనం మేరకు వివరాలువనపర్తి జిల్లా గోపాల్‌పేట మండలములోని చెన్నారం గ్రామానికి చెందిన భవాని 26సంవత్సరాలు కుటుంబకలహాలతో జీవితం పై విరక్తి చెంది బుధవారం ఉదయం ఎర్రవల్లి మండలంలోని బీచుపల్లి పుష్కర ఘాట్‌కు వచ్చి నదిలో దూకేందుకు ప్రయత్నించగా అక్కడే విధులలో ఇటిక్యాల పోలీస్ బ్లూ కోర్ట్స్ సిబ్బంది శ్రీనివాస్, వరద రాజులు ఆమెను గుర్తించి నదిలోకి వెళ్లకుండా అడ్డుకొని ఎర్రవల్లి లోని పోలీస్ ఔట్ పోస్టు నందు కౌన్సిలింగ్ చేసి అనంతరం వారి కుటుంబ సభ్యులను పిలిపించి వారికి అప్పగించడం జరిగింది అన్నారు. తక్షణమే బ్లూ కోల్ట్స్ సిబ్బంది స్పందించి మహిళ ప్రాణాలను కాపాడటం పట్ల జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు బ్లూ కోల్ట్స్ సిబ్బందిని అభినందించారు.

## గుర్తుతెలియని మహిళ శవం లభ్యం



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట పట్టణంలోని మల్లంకుంటలో అనుమానాస్పదంగా నీటిమడుగులో గుర్తుతెలియని మహిళా శవం లభ్యం పరిసర ప్రాంతం వ్యక్తులు శవాన్ని గమనించి బుధవారం ఉదయం పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని శవాన్ని ఆసుపత్రిలోని మార్చురీకి తరలించి విచారణ చేపట్టనున్నట్లు పోలీసులు తెలిపారు.

## యువకుడి పై కేసు నమోదు

**బిజినపల్లి మేజర్ న్యూస్:** భూమి విషయంలో ఓ మహిళలకు సహాయం చేశానన్న చదువుతో యువతిపై అసభ్యంగా ప్రవర్తించడంతో ఓ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగ శేఖర్ రెడ్డి తెలిపారు మండల పరిధిలోని వెలుగొండ గ్రామానికి చెందిన ఓ మహిళ తన భర్తను కోల్పోవడంతో తనకు రావలసిన భూమి విషయంలో కొంతకాలంగా గ్రామంలో గొడవలు జరుగుతున్నాయని అదే క్రమంలో గ్రామానికి చెందిన ఓ యువకుడిని తనకు సహాయం చేసి తనకు రావలసిన భూమిని ఇప్పించాలని చెప్పడంతో కలగజేసుకున్న యువకుడు గ్రామంలో పంచాయతీ పెట్టించి భూమిని తనకు ఇప్పిచ్చాడని అదే అదునుగా భావించిన యువకుడు వెలుగొండ గేటు సమీపంలో ఒంటరిగా ఉన్న మహిళపై అసభ్యంగా ప్రవర్తించాడని మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగ శేఖర్ రెడ్డి తెలిపారు

## మండల కేంద్రానికి చెందిన యువతి అదృశ్యం



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** మండల కేంద్రానికి చెందిన ఓ యువతి అదృశ్యం అయినట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని జేపిఎన్సీఈ ఇంజనీరింగ్ కాలేజీలో రెండో సంవత్సరంలో చదువుతున్న మంత వర్షిత (20) రోజు కాలేజీ నుంచి వచ్చేదని సోమవారం ఎప్పటి లాగే పోయి తిరిగి రాలేదని ఫోన్ చేసినా స్విచ్ ఆఫ్ వస్తుంది అని పోలీసు స్టేషన్లో తల్లి ఫిర్యాదు చేశారు. తన కూతురు ఆచూకీ కనిపెట్టాలని,మండల పరిధిలోని వీరిశెట్టిపల్లి గ్రామానికి చెందిన ఓ యువకుడిపై అనుమానం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేత



**పెద్దమందడి, మేజర్ న్యూస్:** పెద్దమందడి మండలం జగత్ పల్లి గ్రామానికి చెందిన చవ్వ పెద్ద వెంకటయ్య మృతి చెందాడు. ఈ విషయాన్ని చెవ్వ గట్టు యాదవ్ పెద్దమందడి మండల సమన్వయకర్త తూడి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి, అంత్యక్రియలు ఖర్చుల నిమిత్తం రూ. 5వేలు ఆర్థిక సాయాన్ని చెవ్వ గట్టు యాదవ్ ద్వారా, జగత్‌పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నేతల ద్వారా మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టు యాదవ్, చవ్వ మున్నూరు రాములు, పర్వతాలు యాదవ్, చంద్ర సాగర్, శేషు , రమేష్, పురుషోత్తం, కోనూరు బాలయ్య ఉన్నారు. మృతుని కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు : షిటీమ్ పోలీసులు




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు బుధవారం రోజు నారాయణపేట జిల్లా కేంద్రంలోని శ్రీబాలాజీ ఐటిఐ కాలేజీలో విద్యార్థులకు పలు సామాజిక అంశాలు అయినా ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, డ్రగ్స్, గంజాయి, ట్రాఫిక్ చట్టాలు తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. షిటీమ్ పోలీసులు బాలరాజు మాట్లాడుతూ ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే పేట షీ టీం సెల్ నంబర్ 8712670398 పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని గంజాయి, డ్రగ్స్ కి బానిసలై తమ లక్ష్యాలను నెరవేర్చుకోక ఇతర చెడు వ్యసనాలకు అలవాటు పడటం జరుగుతుంది. కావున అలాంటి వాటికి దూరంగా ఉండి చదువుపై శ్రద్ధ కనబరిచి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, షీ టీం పోలీసులు సమీనా, చెన్నయ్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యువతను విస్మరించిన కేంద్ర బడ్జెట్ - డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధ సైదులు



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో యువతను విస్మరించిందని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధం సైదులు బుధవారం ఒక ప్రకటనలో ఆరోపించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగ సమస్య కు శాశ్వత పరిష్కారం చూపలేదని వారు కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఆలోచించి వెనుకబడిన రాష్ట్రాలకి బడ్జెట్ కేటాయించి రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే నిరుద్యోగ యువతకు కేటాయించి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. ఉపాధి అవకాశాలు కేంద్ర ప్రభుత్వం సృష్టించకుంటే నిరుద్యోగ యువత ఉద్యమాల బాట మరియు నిరుద్యోగ హక్కులకై ఉద్యమించాలని అన్నారు

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెల్కపల్లి మండల పరిధిలోని చిన్నముద్దునూరు ప్రాథమికోన్నత పాఠశాల నుండి ఇటీవల బదిలీలు మరియు ప్రమోషన్ల పైన వెళ్లిన ఉపాధ్యాయులకు బుధవారం పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు వీడ్కోలు పలికారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుల అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో మండల నోడల్ అధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బదిలీలు మరియు ప్రమోషన్లు సహజమని అన్నారు. ఉపాధ్యాయులు ఎక్కడ ఉన్నా అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పాలన్నారు. అనంతరం పదోన్నతి పై వెళ్లిన ఉపాధ్యాయుడు సాజిద్ విద్యార్థులకు అవసరమైన నోటుబుక్కులు, మరియు పలకలు ,పెన్నులు, ఎగ్జామ్ ప్యాడ్లను అందించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రావు, పదోన్నతులపై వెళ్లిన ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, సాజిద్, మల్లయ్య మరియు బదిలీపై వెళ్లిన రాజశ్రీ, సాయిప్రకాష్ మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం శకుంతల, శ్రీలత, ఉమాబాయి, రాజవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ లీక్ అయి మంటలు అంటుకున్న సంఘటనలో చికిత్స పొందుతూ భార్యాభర్తలు మృతి

**గోపాలపేట మేజర్ న్యూస్ :** మున్నూరు గ్రామంలో గ్యాస్ లీకై మంటలైన సంఘటనలో హైదరాబాదులో చికిత్స పొందుతూ భార్యాభర్తలు మృతి చెందినట్లు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు ఈనెల 18వ తేదీన గ్యాస్ సిలిండర్ రిపేరు చేస్తుండగా ప్రమాదవశాత్తు గ్యాస్ లీక్ అయి మంటలు రావడంతో గ్రామానికి చెందిన సోడే వెంకటయ్య భార్య చిట్టెమ్మతో పాటు సిలిండర్లు సరఫరా చేసే అబ్బాయి శంకర్ కు తీవ్ర కాయాలుకాగా వనపర్తి ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు చికిత్స పొందుతూ సోడి వెంకటయ్య చిట్టమ్మలు చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు మృతి చెందిన భార్యాభర్తల శవాలను పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన యువనాయకుడు ఎర్వ సాయి ప్రసాద్ యాదవ్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా అచ్యుతపురం గ్రామానికి చెందిన బాషపాగు రాములు (36) ఆకస్మాతుగా మరణించారు. ఆరెండ్ల క్రింద జరిగిన ఆక్సిడెంట్ కారణంగా అనారోగ్యంతో మృతి చెందారు. ఇట్టి విషయాన్ని గ్రామ యువకులు సురేష్, మహేష్ ,సూరి, వనపర్తి జిల్లా యువనాయకుడు ఎర్వ సాయి ప్రసాద్ యాదవ్ కు తెలుపగా , వెంటనే స్పందించిన సాయి యాదవ్ మృతుని నివాసానికి వెళ్లి రూ. 5వేలు ఆర్థిక సహాయం అందించారు. ఎర్వ సాయి ప్రసాద్ యాదవ్ వెంట చిట్యాల యువ నాయకుడు లక్ష్మి నారాయణ , తదితరులు ఉన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం : జేకే ట్రస్ట్ చైర్మన్



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన ఎరుకలి గానుగు చంద్రయ్య అనారోగ్యంతో మరణించిన సంధర్బంగా పేద కుటుంబం అని వారి అంత్యక్రియలకు గాను జేకే ట్రస్ట్ చైర్మన్ లు నర్సింహ చారి సుధాకర్ చారి లు మానవతా దృక్పథంతో మృతుని కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో జేకే ట్రస్ట్ డైరెక్టర్ సుధాకర్ చారి పుట్టి ఆంజనేయులు ఎరుకలి మాసయ్య ఎరుకలి వెంకటయ్య ఎరుకలు బుచ్చయ్య ఎరుకలి పెంటయ్య ఎరుకలి కృష్ణయ్య ఎరుకలి మల్లేష్ పాల్గొన్నారు వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

## మానవ మనుగడకు చెట్లు మూలధారం : యస్.ఐ వై భాగ్యలక్ష్మి రెడ్డి



**మక్తల్ మేజర్ న్యూస్** మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఆవరణలో వనమహోత్సవంలో భాగంగా యస్.ఐ వై.భాగ్యలక్ష్మి రెడ్డి మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా యస్.ఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని మానవ మనుగడకు చెట్లు జీవన ఆధారమని ప్రతి ఇంటి ఆవరణలో నాలుగు మొక్కలు నాటాలని మొక్కలు పెంచడం వల్ల వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని యస్.ఐ వై భాగ్యలక్ష్మి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో రెండవ యస్.ఐ ఆచారి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## అక్రమ అరెస్టును ఖండించండి పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారాం



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** విద్యారంగ సమస్యలపై పోరాడుతున్న పిడిఎస్‌యూ విద్యార్థి సంఘం మహబూబ్నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారాం ను ఏఎస్ఐ వెంకటస్వామి ఆక్రమంగా అరెస్టు చేసి చిన్న చింతకుంట పోలీస్ స్టేషన్ కి తరలించడం పై తీవ్రంగా ఖండిస్తున్నాననీ ఆయన తెలిపారు ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ విద్య రంగ సమస్యలు పరిష్కరించాలని అడిగితే అక్రమంగా అరెస్టు చేస్తారా. గత ప్రభుత్వం లాగానే కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా విద్య రంగం పట్ల , సరైన ప్రణాళికతో లేకపోవడంతోనే ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని కూడా నియమించలేని స్థితిలో ఈ ప్రభుత్వం ఉంది. ఇప్పటివరకు పూర్తి స్థాయిలో పాఠశాలలకు పాఠ్యపుస్తకలు కూడా అందలేదు విద్యార్థుల హక్కులకై , విద్యాభివృద్ధికై జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో విద్య రంగానికి 30% నిధులు కేటాయించాలని , పెండింగ్లో ఉన్న 8వేలకోట్లకు పైగా స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలనీ అడిగితే పోలీసులతో అక్రమంగా అరెస్టు చేస్తారా. ఇదేనా కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా పరిపాలన? రాష్ట్ర ప్రభుత్వానికి విద్యారంగం పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా వారు చేస్తున్న డిమాండ్లను అమలు చేయాలని అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని జే యాన్ దేవదానం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) మండల కార్యదర్శి డిమాండ్ చేశారు.

## జప్తు చేయబడినవాహనాల వేలంపాట

**నాగర్‌కర్నూలు మేజర్‌న్యూస్:** మధ్యనిషేధా, ఆబ్కారీ స్టేషన్ నాగర్ కర్నూలు పరిధిలో నాటు సారాయి రవాణా కేసులలో జప్తు చేయబడిన (02)వాహనాలు ఆటో మరియు టీవీఎస్ వాహనాల వేలంపాట తేది 26.07.2024 ఉదయం 11:00గంటలకు నాగర్‌కర్నూలు మధ్యనిషేధా మరియు జిల్లా అధికారిణి డి.గాయత్రీ యొక్క ఆధ్వర్యంలో వాహనాల వేలంపాట ఆబ్కారీ స్టేషన్ నందు నిర్వహించబడును కావున ఆసక్తి గలా వ్యక్తులు తగిన మోతాదులో ధరవత్ చెల్లించి వేలంపాట లో పాల్గొనగలరని జీ.కళ్యాణ్ మధ్యనిషేదా %ఢ% ఆబ్కారీ ఇన్స్పెక్టర్ నాగర్ కర్నూలు పత్రిక ప్రకటన లో పేర్కొన్నారు.

## ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్‌తో ఎమ్మెల్యే సమావేశం

### - 1666 రైతులకు 9 కోట్ల 42 లక్షలు మాఫీ



**గోపాలపేట మేజర్ న్యూస్ :** ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలో రైతు రుణమాఫీ పథ కం అమలు చేసి న ఘనత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని ఎమ్మెల్యే మెగా రెడ్డి అన్నారు బుధవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ వికాస్ బ్యాంక్ మేనేజర్ తో సమావేశమయ్యారు 1666 మంది లక్ష లోపు రైతులు ఉన్నవారికి తొమ్మిది కోట్ల 42 లక్షల రూపాయలు రుణమాఫీ అయిందని ఎమ్మెల్యే తెలిపారు 1531 మంది లక్షపై వారికి 20 కోట్ల 58 లక్షలు జమ కావాల్సి ఉన్నదని వివరించారు ప్రతిపక్షం వాళ్లు ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపారు ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని ఆత్రుతతో రైతులు బ్యాంకుల వద్దకు వస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ యాదవ్ ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి వనపర్తి మున్సిపల్ కమిషనర్ పి రవి ఉన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ



**మిడ్జిల్ మెజర్‌న్యూస్:** మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిని బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికతనికి చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్య సిబ్బంది ఆరోగ్య సిబ్బంది హాజరు పట్టికను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు వినిపించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని వైద్యులకు తెలిపారు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు నిరంతరం కురుస్తున్న వర్షాల వలన ప్రజలకు డెంగ్యూ మలేరియా మరియు ఇతర సీజన్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. వైద్యాధికారులు పల్లె దావకాన వైద్యాధికారులతో సమన్వయ పరుచుకొని గ్రామాలలో ఉన్న ప్రతి గర్భిణీ స్త్రీకి సేవలందిస్తూ వారి ఎక్స్ప్రెషన్ డేటా డెలివరీ క్యాలెండర్ ద్వారా గుర్తించి 102 వాహనం ద్వారా ప్రభుత్వ దావఖానాలో చేర్పించి గర్భిణీ స్త్రీలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా నిరంతరం సేవలందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకాంత్ సుభాష్ చంద్రబోస్ ఆరోగ్య సిబ్బంది తదితరులున్నారు

## రోడ్డుపై వరి నాట్లు వేసి నిరసన తెలిపిన కాలనీవాసులు



**వంగూరు మేజర్ న్యూస్.** మండల కేంద్రంలోని దళితవాడలో మట్టి రోడ్డుపై బుధవారం వర్షపు నీరు నిలిచి కాలనీవాసుల రాకపోకలకు అంతరాయం కలిగి ఇబ్బందులకు గురయ్యారు. దీంతో కాలనీవాసులు రోడ్డుపై నిలిచిన నీటిలో వరి నాట్లు వేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బి బాలస్వామి సిఐటియు మండల కార్యదర్శి బి శివరాములు కాలనీవాసులు రావులమ్మ రుక్కమ్మ వెంకటమ్మ రాకేష్ సైదులు పోచయ్య వెంకయ్య పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు లేక ఆటలాడుకుంటున్న విద్యార్థులు



**మాగనూరు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అమ్మపల్లి గ్రామంలో ప్రభుత్వం బీద విద్యార్థుల కోసం ప్రభుత్వ పాఠశాలలో చదవాలని ఉద్దేశంతో ప్రభుత్వం గ్రామాలలో పాఠశాలలు ఏర్పాటు చేసి ప్రభుత్వం తరపున ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సంకల్పంతో ఉపాధ్యాయులు నియమిస్తే పాఠశాలలకు రాకుండా పోవడం ఎంతవరకు సమంజసం అని అమ్మపల్లి గ్రామ ప్రజలు మండిపడుతున్నారు. అమ్మపల్లి గ్రామంలో ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేశారు. ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులు పాఠశాల ఆవరణలో ఆటలాడుకుంటున్నారు. ఉపాధ్యాయులు లేని విషయం స్వీపర్ ను విచారించగా టీచరు ఈరోజు లీవ్ లో ఉందని అన్నారు. పాఠశాలల్లో టీచర్లు లేని సమయంలో ఎమ్మార్సీలో గాని క్లస్టర్ హెడ్మాస్టర్ గాని విషయం తెలియజేయాల్సింది. ఈ యొక్క పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేని విషయం మీడియా సి ఆర్ పి కృష్ణయ్య ను ఫోన్ ద్వారా సంప్రదించుటకు ప్రయత్నం చేస్తే ఫోన్ లిఫ్ట్ చేయలేదు. సంపన్నులు ప్రైవేటు పాఠశాలలకు తమ పిల్లలను పంపిస్తుంటారు. కానీ నిరుపేద కుటుంబాల పిల్లలు ప్రభుత్వ బడులలో చదువుకొంటారు. కావున అధికారులు పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ఉపాధ్యాయులు పాఠశాలకు సక్రమంగా విధులు నిర్వహించి ఏర్పాట్లు చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి న్యాయం చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు,స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలలో డాక్టర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

### - కళాశాల ప్రిన్సిపాల్ డా. డి రాంకిషన్

**నారాయణపేట మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆధ్వర్యంలో జరిగే ఈ నియామకాలకు డాక్టర్లు నేరుగా తమ సర్టిఫికెట్లతో ఈ నెల 25 గురువారం నుండి ఆగస్టు 3 వరకు, ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటలవరకు, అప్పక్ పల్లి లో ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాలలో హాజరు కావాలని కోరారు. నారాయణపేట ప్రభుత్వ వైద్య కళాశాలలో గౌరవ వేతనంతో కూడిన కాంట్రాక్ట్ ప్రాతిపదికన వివిధ స్పెషాలిటీలకు సంబందించిన ప్రొఫెసర్లు-11, అసోసియేట్ ప్రొఫెసర్లు- 16,అసిస్టెంట్ ప్రొఫెసర్లు-24, సీనియర్ రెసిడెంట్లు- 21, మరియు ట్యూటర్-5 పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తునట్లు పేర్కొన్నారు. ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, సీనియర్ రెసిడెంట్ పోస్టుకు దరఖాస్తు చేసుకొనే అభ్యర్థులు ఎండీ, ఎంఎస్, పీజీ డిగ్రీ లో సాధించిన మార్కులు , ట్యూటర్ పోస్టులకు ఎంబీబీస్ లో సాధించిన మార్కులు పరిగణలోకి తీసుకుంటామని, ఆర్ ఓ ఆర్ ను అనుసరిస్తామని, ప్రిన్సిపాల్ తెలిపారు. ట్యూటర్, సీనియర్ రెసిడెంట్ పోస్టులకు దరఖాస్తుదారుడి వయసు 31 మార్చి 2025 నాటికి 45 ఏళ్ళ లోపు ఉండాలని స్థానికేతర అభ్యర్థుల కంటే స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు చెప్పారు. ప్రొఫెసర్ల వేతనం నెలకు రూ.1,90,000 ఉంటుందని, అసోసియేట్ ప్రొఫెసర్ల వేతనం నెలకు రూ.1,50,000,అసిస్టెంట్ ప్రొఫెసర్ల వేతనం నెలకు రూ.1,25,000, సీనియర్ రెసిడెంట్ వేతనం నెలకు రూ.92,575, ట్యూటర్ నెలకు రూ.55,000 ఉంటుందని తెలిపారు. దరఖాస్తు తో పాటు ఒరిజినల్ అకడెమిక్ సర్టిఫికెట్లు, పాస్పోర్ట్ సైజు ఫోటో, రెండు సెట్లు. అకడెమిక్ సర్టిఫికెట్ల ఫోటో కాపీలతో, నారాయణపేట గవర్నమెంట్ మెడికల్ కాలేజ్, ప్రిన్సిపాల్ ఛాంబర్ లో జరిగే ఇంటర్వ్యూ కి హాజరు కావాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు : జడ్పీ సీఈఓ గోపాల్ నాయక్



**లింగాల, మేజర్‌న్యూస్:** అంకితభావంతో పనిచేసినప్పుడే గ్రామ అభివృద్ధి సాధ్యమని, బాధ్యతలను విస్మరించి విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరంగా చర్యలు తప్పవని జెడ్పి సీఈఓ గోపాల్ నాయక్ అన్నారు. బుధవారం కోమటికుంట, సురాపురం, పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువు పట్ల ఆసక్తి కలిగి రాణిస్తారని అన్నారు. మెనూ ప్రమాణాలను పాటించి మధ్యాహ్న భోజనం సక్రమంగా అమలయ్యే విధంగా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని సూచించారు. వంట వండేటప్పుడు నిబంధనలు పాటిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకొని పౌష్టికమైన ఆహారాన్ని అందించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్య విద్య పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. విద్యా ప్రమాణాలు పెంపొందించే విధంగా కృషి చేయాలని సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలనకు సంబంధించిన దరఖాస్తులను పరిశీలించారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి గ్రామ కార్యదర్శులు అంకితభావం కృషి చేయాలని అన్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామపంచాయతీ కార్యదర్శుల బాధ్యత మరింత పెరిగిందని గుర్తు చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి శ్రద్ధ తీసుకోని, గ్రామాలలో మౌలిక సదుపాయాలను కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేసి అంటువ్యాధులు ప్రబలకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తాగునీరు కలుషితం కాకుండా చూడాలన్నారు. పారిశుద్ధ్యం పట్ల తగు రీతిలో చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ పంచాయితీలలో అందుబాటులో లేని పంచాయతీ కార్యదర్శులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిబంధనల ప్రకారం ఉపాధి పనులను చేపట్టి జాబ్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి పని కల్పించాలని సూచించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయులు, ఎంపీఓ కర్ణనాయక్, ఈజీఎస్ ఏపీవో ఇమామ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్ నిర్మాణం కోసం చొరవ తీసుకోండి

### - అధికారులకు నస్రుల్లాబాద్ తాండ ప్రజల వినతి



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్ల మండల పరిధిలోని నసరుల్లాబాద్ తాండ గ్రామపంచాయతీకి మంజూరైన సబ్ స్టేషన్ ఏర్పాటు నస్రుల్లాబాద్ తాండ గ్రామపంచాయతీ పరిధిలోని సర్వేనెంబర్ 526లో చేపట్టేందుకు చొరవ తీసుకోవాలని ఆర్‌డివో, %జ% స్థానిక తహసిల్దార్‌లకు నసురుల్లాబాద్ తాండ గ్రామపంచాయతీ వాసులు బుధవారం వినతి పత్రాలు అందజేశారు. గత ప్రభుత్వ హయాంలో నసురుల్లాబాద్ గ్రామానికి సబ్ స్టేషన్ మంజూరు అయ్యింది. స్థలం లేనందువలన నిలిచిపోయింది. తిరిగి ఇప్పుడు సబ్స్టేషన్ నిర్మాణం కొరకు అనుమతులు వచ్చాయి. ఈ నేపథ్యంలో అధికారులు చొరవ తీసుకొని ప్రభుత్వ స్థలము ఉన్న సర్వే నెంబర్ 526 లో సబ్స్టేషన్ నిర్మాణం జరిపేలా చూడాలని కోరారు. ఇది జరిగితే వెనుకబడ్డ నసురుల్లాబాద్ తాండ గ్రామపంచాయతీ అభివృద్ధి చెందుతుందనీ తండావాసులు అభ్యర్థించారు. వినతి పత్రాలు అందజేసిన వారిలో మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, మాజీ వార్డ్ మెంబర్లు రాజేష్, అగ్గిరామ్, రమేష్, రాజు, పెంట్య నాయక్, పలువురు గ్రామస్తులు ఉన్నారు.


## విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

**నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పెదర, ఉప్పునుంతల**

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

**9059897456, 9440126456**